క్లుప్తంగా

పరామర్శ


నివాళులర్పిస్తున్న సిరిసిల్ల రాజయ్య

టేకుమట్ల : మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన ఒరంగంటి భూలోకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారికి మనోధైర్యాన్ని కల్పించి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాదం కొముర‌య్య, కత్తి సంపత్, వెంకటరాజిరెడ్డి, శ్రీనివాస్, శంకర్, రాజయ్య ఉన్నారు.

'రథయాత్రను జయప్రదం చేయండి'

ఏటూరునాగారం: ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి విశారదన్ మహారాజ్ నిర్వహించే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను జయప్రదం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికారం కోసం విశారదన్ మహారాజ్ చేపట్టిన రథయాత్రో పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రథయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కేయూ క్యాంపస్: జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈనెల 10నుంచి 15వ తేదీ వరకు సభలను నిర్వహించనున్నారు. ఈమేరకు సభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సంఘం నాయకులు వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు, విద్యారంగ సమస్యలపై పోరాడిన జార్జిరెడ్డి ఆశయాలను సాధించాలని కోరారు. పీడీఎస్‌యూ జిల్లా కమిటీ బాధ్యులు ఉడుత గణేష్, రాజేష్, అనిల్, సాయితేజ, సందీప్, పవన్ పాల్గొన్నారు.

శిథిలం.. శ్మశాన వాటికలు


వరద ఉధృతికి ధ్వంసమైన టేకుమట్ల వైకుంఠధామం


నిరుపయోగంగా ఉన్న రాఘవరెడ్డిపేట వైకుంఠధామం

- అలంకారప్రాయంగా వైకుంఠధామాలు
- రోడ్ల వెంట, చలివాగులో అంత్యక్రియలు

టేకుమట్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.12.60లక్షల నిధులతో గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించింది. కాగా ఇవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మండలంలోని 24గ్రామాల్లో నిర్మించిన అన్ని వైకుంఠధామాల్లో టేకుమట్ల, ఎంపేడు, గుమ్మడవెల్లి వైకుంఠధామాలు చలివాగు ఒడ్డుకు ఉండగా గతేడాది కురిసిన భారీ వర్షాలకు చలివాగు ఉప్పొంగి వరద ఉధృతికి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆశిరెడ్డిపల్లి, అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి గ్రామాల వైకుంఠధామాలు చలివాగు ఉధృతికి స్వల్పంగా శిథిలమయ్యాయి. మండలంలోని పంగిడిపల్లి, వెలిశాల, రామకిష్టాపూర్(టి), గర్మిళ్లపల్లి, కుందనపల్లి మినహా ఎక్కడా వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో చాలా చోట్ల అలంకారప్రాయంగా మారి శిథిలమవుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో చెరువుల్లో నిర్మించడంతో అవి పూర్తిగా వినియోగంలోకి రాలేని పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ స్థలాలు లేక..

కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో అధికారుల ఒత్తిళ్లతో గతంలో సర్పంచ్‌లు చెరువుల్లో శ్మశాన వాటికలు నిర్మించారు. ఇప్పటి వరకు వాటి వైపు చూసిన దాఖలాలు లేవు. త్వరగా నిర్మించాలంటూ అధికారుల ఒత్తిళ్లతో భవిష్యత్ తరాలకు ఉపయోగపడకుండా నిర్మించారు. శ్మశానవాటికల వల్ల ప్రజాధనం దుర్వినియోగమైందని పలువురు మండిపడుతున్నారు.

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

మండలంలోని ఆయా గ్రామాల్లో వైకుంఠధామాలు నిర్మించారు. ఇప్పటి వరకు కొన్ని గ్రామాల్లో వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రధాన రోడ్ల వెంట, చలివాగులో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ప్రధాన రోడ్ల వెంట మృతదేహాలను దహనం చేస్తున్న సమయంలో రోడ్ల వెంట ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చలివాగు, ప్రధాన రోడ్ల వెంట మృతదేహాల దహనాన్ని నివారించాలని మండల వాసులు కోరుతున్నారు.

చలివాగులోనే అంత్యక్రియలు



వైకుంఠధామం పక్కనే వాగు ఉండడంతో మృతదేహాలను చలివాగులోనే దహనం చేస్తున్నారు. పేరుకే వైకుంఠధామం, అయినా దహన కార్యక్రమాలన్నీ చలివాగులోనే నిర్వహిస్తున్నారు. చలివాగు నీటిని గ్రామాల్లో తాగునీటి కోసం పంపింగ్ చేస్తున్నారు. చలివాగులో అంతిమ కార్యక్రమాలు చేయకుండా వైకుంఠధామంలో కొనసాగించాలి.

- బట్టల మొగిళి, గుమ్మడవెల్లి

అధికారులు చర్య తీసుకోవాలి



మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రోడ్డులో గల చెరువు కట్టల వెంట మృతదేహాలను దహనం చేస్తున్నారు. ఆ సమయంలో రోడ్డు వెంట ప్రయాణించే వారు ఇబ్బంది పడుతున్నారు. దహన సంస్కారాల కోసం నిర్మించిన వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలి. అందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

- సలికొమ్ముల ప్రభాకర్, టేకుమట్ల

పేదలకు సన్న బియ్యం పంపిణీ


మల్హర్ : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాజయ్య


కాళేశ్వరం: కన్నెపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

మల్హర్ : మండలంలోని పాత రుద్రారం గ్రామంలో పేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సన్న బియ్యాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, నాయకులు చిగురు సదయ్య, చంద్రమోహన్, చంద్రగిరి అశోక్, పగడాల లింగయ్య, అల్లాడి సురేష్, గాదె గట్టయ్య, నగరపు ప్రభాకర్, జాడి రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కన్నెపల్లి (మెట్టుపల్లి) గ్రామంలోని రేషన్ షాపులో ఆదివారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముల్కల శోభారవీందర్‌రెడ్డి, లోకుల పోశం, డీలర్ వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ మొగిలి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


బొమ్మాపూర్ గుట్టపై మందరగిరి వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకను నిర్వహిస్తున్న అర్చకులు

కాళేశ్వరం : మహదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మాపూర్ గుట్టపై వెలిసిన శ్రీమందరగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీభూ నీలాదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని దేవస్థానం అర్చకులు తిరునగరి నవీన్‌చారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకను తిలకించేందుకు తెలంగాణ, మహారాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ వేలాన్ని వెన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ. 8వేలకు దక్కించుకున్నాడు. ఆలయ అధికారులు, అర్చకులు అతడిని సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. అంతకు ముందు శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీపీ రాణిబాయి పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి చేయూత


కాటారం: కుట్టుమిషన్ అందజేస్తున్న సభ్యులు

కాటారం : మండల కేంద్రానికి చెందిన రైతు బొడ్డు సంజీవ్ అప్పుల బాధతో గతేడాది మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చేయూతనందించారు. సంజీవ్ భార్య సుమలత, ఇద్దరు కుమారులను రైతు స్వరాజ్య వేదిక సభ్యులు పరామర్శించారు. రూ.40 వేలు ఆర్థికసాయంతో పాటు కిరాణా షాపు నిర్వహణకు, కుట్టు మిషన్ అందజేశారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య కిరాణం దుకాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, ఐలయ్య, చల్లగరుగుల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుల ఆర్థికసాయం


మొగుళ్లపల్లి: నగదు అందజేస్తున్న స్నేహితుడు

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి పై గత నెలలో జరిగిన ప్రమాదంలో మోత్కురి మౌనిక కుమారుడు మనుదీప్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు మౌనిక కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలుసుకున్న 2007–08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మనుదీప్ చికిత్స కోసం రూ.45,000 ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. తిప్పరపు కిరణ్, రోజా, తిప్పరపు సురేందర్, రంపిసా రాజేందర్, చాట్ల నరేష్, బత్తిని రాజు, శ్రీను, రాజు, ప్రశాంత్, లలిత, నాగరాణి, అరుణ, హారిక తదితరులు ఉన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు


మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు


రేగొండ: వేడుకలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మొగుళ్లపల్లి : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను మండలంలో ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో, బూత్ స్థాయిలో బీజేపీ జెండా ఆవిష్కరించినట్లు మండల అధ్యక్షుడు మోరె వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలకు నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను, దోపిడీని నిలువరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం న్విహించారు. బీజేపీ నాయకులు మాచర్ల రఘు, చెక్క నర్సయ్య, గుండ సురేష్, పెరుమాండ్ల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, మైదం శ్రీకాంత్, అనుప మహేష్, కెంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, రావుల రాకేష్, రవి, శ్రావణ్, రాజు, శివ పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, మండల అధ్యక్షుడు రాజేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, నాయకులు మనోహర్, విష్ణు, రాంబాబు, వేణు, బాబురావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రమణీయం రాములోరి కల్యాణం


చిట్యాలలో..


చిట్యాల: జడలపేటలో..


మల్హర్: కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు


కాళేశ్వరం: తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు రామాచారి


భూపాలపల్లి అర్బన్ : కల్యాణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జీఎం దంపతులు


మొగుళ్లపల్లి: కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు


చిట్యాల: వెంకట్రావుపల్లిలో..


మొగుళ్లపల్లిలో..

- వేదమంత్రోచ్చరణలతో సీతారాముల కల్యాణం

రేగొండ: జగదానంద కారకుడు, జగదాబిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే రాములోరి కల్యాణ వేడుక కనుల పండువగా సాగింది. మండలంలోని రూపిరెడ్డిపల్లి, రావులపల్లి గ్రామాల్లో, కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి, నిజాంపల్లి గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు సూదనబోయిన ఓంప్రకాష్, మేకల భిక్షపతి, ఆవుల మహేందర్, వీరబ్రహ్మం, ఈర్ల శ్యామ్, గండి తిరుపతి, ప్రభాకర్, ఓమాజీ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ : మండలంలోని తాడిచర్ల వేంకటేశ్వర ఆలయం, ఎడ్లపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాముల పాటు పలు దేవతల ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల కల్యాణానికి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో పురోహితులు వేదమంత్రోచ్చరణ మధ్య రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.


మొగుళ్లపల్లి: రంగాపురంలో..


టేకుమట్లలో సీతారాముల కల్యాణ వేడుకలు

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మొగుళ్లపల్లి: మండంలోని రంగాపురం, మొగుళ్ళపల్లి, పోతుగల్లు, పిడిసిల్ల, వేములపల్లి, ఇస్సిపేట గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీరాముని కల్యాణంలో ప్రజలు పాల్గొన్నారు. మండల కేంద్రంలో కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంతో పాటు జూకల్, చల్లగరిగ, జడల్‌పేట తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్‌పూర్‌లో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ తంతును తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం : కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీరామాలయంలో సీతారామచంద్రస్వామి వారి కల్యాణ వేడుకను వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం రామాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యుల ఆధ్వర్యంలో దేవస్థాన అర్చకులు, వేద పండితులు, కల్యాణ యాగ్నికులచే సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ తంతును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ మహేష్ తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు స్థలం సరిపోకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, సత్తమ్మ, మాజీ ధర్మకర్తలు అశోక్, శ్యామ్ దేవుడా తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

వేలంలో రూ.7,116 ఆదాయం

కల్యాణం అనంతరం స్వామివారి కలశం, కొబ్బరికాయను వేలం వేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన లేతకరి రాజబాపు రూ.7,116తో వేలంలో దక్కించుకున్నాడు. ఆలయం తరపున అతడిని సన్మానించి కలశం, కొబ్బరి కాయ, తీర్థప్రసాదం అందజేశారు.


మల్హర్: తాడిచర్ల వేంకటేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణం చేస్తున్న అర్చకులు


కాటారం భక్తాంజనేయ స్వామి ఆలయంలో కల్యాణ తంతు జరిపిస్తున్న పురోహితులు


భూపాలపల్లి అర్బన్ : కల్యాణ వేడుకకు హాజరైన భక్తులు


టేకుమట్ల: వెలిశాలలో..


టేకుమట్ల: రాఘవరెడ్డిపేటలో..


మల్హర్: ఎడ్లపల్లి సాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణం


కాళేశ్వరం: వేలంలో కలశం దక్కించుకున్న భక్తుడు